APTEL /26/A1193

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 8 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 బుధవారం 25 ఫిబ్రవరి 2026 వెల : 05/-

GK MEDIA

కావలెను

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పనిచేయుటకు

జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్స్, రిపోర్టర్స్ కావలెను


సంప్రదించవలసిన నెం: 9696571571

GK Media Broadcasting Network

### సీపీ పాలనలో

# ఎన్నో విధ్వంసాలు

• సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, (ఫిబ్రవరి 24) : గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (NDDB) రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20

2 లో

### రూ.12,236 కోట్లతో రైల్, మెట్రో, ఎయిర్ పోర్ట్ ప్రాజెక్టులకు

# కేంద్రం ఆమోదం



న్యూఢిల్లీ, (ఫిబ్రవరి 24) : కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నూతన పీఎంఓ బిల్డింగ్ సేవా తీర్థ్‌లో మంగళ వారం నాడు మంత్రి వర్గం సమావేశమైంది. కేరళ పేరు మార్పుతో సహా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశానం తరం ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. కేరళ పేరును కేరళంగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, పేరు మార్పు బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తరువాత బిల్లును పార్ల మెంటులో ప్రవేశపెడ తామని చెప్పారు.

మరిన్ని కీలక నిర్ణయాలు

రూ.12,236 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాలు, విధానపరమైన నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో రైల్వేలు, అర్బన్ ట్రాన్‌పోర్ట్, ఏవియేషన్, మౌలిక సదు పాయాల కల్పన వంటివి ఉన్నాయి. విద్యుత్ రంగం సంస్కరణలపై కూడా విధానపరమైన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా-జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్-కియుల్ మధ్య 3, 4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ.1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా-చాందిల్ మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ. 1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది. రూ.1,067 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్-2బి విస్తరణకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### పోలవరం ప్రాంతంలో మరోమారు

# పులికలకలం

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అటవీ అధికారులు**

రాజమండ్రి, (ఫిబ్రవరి 24) : పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖ పట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ

(మిగతా 2వ పేజీలో)

### మంత్రి లోకేష్ పనితీరును

# ప్రశంసించిన హైకోర్టు




అమరావతి, (ఫిబ్రవరి 24) : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూలచర్యగా

2 లో

### ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే

# సహించే ప్రసక్తే లేదు

**ఏపీ హోంమంత్రి అనిత**




అమరావతి, (ఫిబ్రవరి 24) : కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45 శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళుతుందో లేదో తెలియని

2 లో

### గుంటూరు ఛానల్ ఆధునీకరణకు

# 369 కోట్లు

- ప్రభుత్వ పరిశీలనలో అంచనాలు
- మండలిలో ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం




అమరావతి, (ఫిబ్రవరి 24) : గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ

మిగతా 2లో...

# గుబులు రేపుతున్న బర్డ్ ఫ్లూ

**▸▸ సరిహద్దు చెక్‌పోస్ట్‌లో ప్రత్యేక పర్యవేక్షణ**




చెన్నై, (ఫిబ్రవరి 24) : ఆంధ్ర రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ ప్రబలుతోందని వస్తున్న వార్తలతో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద పర్యవేక్షణ తీవ్రతరం చేశారు. చిత్తూరు, తిరుపతి తదితర జిల్లా ల్లోని 50కి పైగా గ్రామాల్లో బర్డ్‌ఫ్లూతో వందలాది కోళ్లు మృతి చెందుతున్నట్లు అందిన వార్తలతో.. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు, ఆంధ్ర-తమిళనాడు సరిహద్దుల్లోని చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణి- పొన్ పాడి, ఊత్తుకోట-పెరియపాళయం, గుమ్మిడిపూండి- పొత్తికుళం తదితర మూడు ప్రాంతాల్లోని చెక్ పోస్టుల వద్ద వారం రోజులుగా పశుసంవర్ధక శాఖ

మిగతా 2వ పేజీలో..



### కొండప్రాంతాల్లో

# రహదారులకు అడవితల్లి బాట

- రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలు
- అసెంబ్లీలో ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం

అమరావతి, (ఫిబ్రవరి 24) : గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల కోసం 'అడవితల్లి బాట'

▸▸| మిగతా 2వ పేజీలో..

### పశు వైద్యశాల

# ఆధునీకరణకు చర్యలు



- అవసరమైన ఉపకరణాల సరఫరా
- అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి, (ఫిబ్రవరి 24) : పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రకటించారు.

# సీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు

కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకా లతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామివారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలి చ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసా యనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. CFTRI ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టార న్నారు. 2024 జులై 23న చీణదీ రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు. జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొ న్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు చైర్మన్ పీఏ చిన్న అప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ చైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోప ణలు వచ్చాయని గుర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. కల్తీ నెయ్యి తయారీకి వివిధ రకాల రసాయ నాలు వినియోగించినట్టు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

# గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్లు

అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానిమస్తూ.. ఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.

# మంత్రి లోకేష్ పనితీరును ప్రశంసించిన హైకోర్టు

అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వ యంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గుబులు రేపుతున్న బర్డ్ ఫ్లూ

అధికారులు, సిబ్బంది ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి వచ్చే సరుకు ఆటోలు, వ్యాన్, లారీ తదితర వాహనాల్లో గుడ్లు, కోళ్లు, కోళ్ల దాణా తదితరాలు తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమినాశిని మందులు పిచికారీ చేసిన అనంతరం రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు. బర్డ్ ఫ్లూ బాధిత ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను వెనక్కి తిప్పి పంపుతున్నారు.

# కొండప్రాంతాల్లో రహదారులకు అడవితల్లి బాట

కార్యక్రమం చేపట్టినట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలవుతోందని.. దీని ద్వారా సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని మంత్రి వివరించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు తొమ్మిదో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ 'అడవితల్లి బాట' కార్యక్రమంపై ప్రశ్న లేవనెత్తారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభలో లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. మన్యం ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారని మంత్రి అన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం కోసం డోలీల ద్వారా రోగులను తరలించాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని చేపట్టారని నాదెండ్ల మనోహర్ వివరించారు. అలాగే ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల సమస్యను కొణతాల రామకృష్ణ సభలో ప్రస్తావించారు. ఈ గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల్లో ఓటుహక్కును కలిగి ఉన్నారన్నారు. అయితే.. ఏపీ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఒడిశా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

# ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు

దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందు వల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'రప్పా.. రప్పా.. నరుకు తాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లా డితే కేసు ఫైల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చగొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొ న్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

# గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛ రథాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట: ఫిబ్రవరి 24 : జగ్గయ్యపేట నియోజకవర్గంలో స్వచ్ఛ రథాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ లో వినాయకుడి గుడి వద్ద అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వచ్ఛ రథం (వాహనం) ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు వ్యర్థాలకు విలువ కల్పించి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చే స్వచ్ఛ రథం వాహనానికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనెడబ్బాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వ్యర్థాలను ఇస్తే వాటిని తూకం వేస్తారని తెలిపారు. ఆ వ్యర్థాల విలువకు సమానమైన నగదును లెక్కించి దానికి బదులుగా సబ్బులు టూత్ పేస్టులు ఉల్లిపాయలు వంటి సుమారు 20 రకాల నిత్యావసర సరుకులు అక్కడికక్కడే అందజేస్తారని వెల్లడించారు గ్రామాలను చెత్తరహితంగా




మారడం ప్రజలకు ఇంటి వద్ద సరుకులు అందించడం వాహనదారులకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం విజయం సాధించింది అన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ రథం – స్వచ్ఛ సంకల్పం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.నితిన్ ఎల్ ఎస్ సి ఎస్ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు ,ఈఓ షేక్ ఖాసిం మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఎన్.ఆర్. కళాశాలలో పోలీసు వారి అవగాహన సదస్సు






పిబ్రవరి 24(గుడివాడ):యువత మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన వన్ టౌన్ సి.ఐ. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు తమ పిల్లల నడవడికను గమనిస్తూ ఉండాలని 15-25 ఏళ్ళలోపు యువత ఎక్కువగా దురలవాట్లకు బానిసలవుతున్నారని, దీనివలన విద్యార్థులు యొక్క బంగారు భవిష్యత్తు నాశనమైపోతుందని దీన్ని తరిమికొట్టాల్సిన భాధ్యత యువత, విద్యార్థులపై ఉందని, నేరాల సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబరు 112కి ఫోన్ చేయాలని వారు కోరారు. నేర ప్రవృతి కలిగిన వారు మానసిక వత్తిడి, మూడ్ స్వింగ్స్, అందరితో పోట్లాటలు చేస్తారు. ఆత్మహత్య చేసుకునే ముప్పు కూడా ఎక్కువుగా వున్నదని తెలియజేసారు. తల్లిదండ్రులు అధ్యాపకులు, విద్యార్థులు అందరూ కలసి మన సమాజమును నేరరహిత సమాజముగా చేయాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు (బాలబాలికలు) పోక్సో చట్టం పరిధిలోకి వస్తారు. 18 ఏళ్ల లోపు పిల్లలను లైంగిక వేధింపులు, దాడులు, అసభ్యకరమైన ప్రవర్తన మరియు అశ్లీల చిత్రాలను రూపొందించబడిన భారతీయ చట్టం పోక్సో చట్టవిరుద్ధంగా పరిగణిస్తుంది. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీమ్, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఎం.జేసుబాబు, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, శక్తి టీం సభ్యులు మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వస్తు సేవల పన్నులు సజావుగా వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





మచిలీపట్నం ఫిబ్రవరి 24:జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి వస్తు సేవల పన్నులు సజావుగా వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వాణిజ్య పన్నుల వసూలు పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖపరిధిలో ఆస్తులు, భూముల క్రయవిక్ర యాలు జరిగినప్పుడు అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. తప్పనిసరిగా వస్తు సేవల పన్నులువసూలు అయ్యేవిధంగాతగిన చర్యలు తీసుకోవాల న్నారు. సంబంధిత వ్యక్తులకు సంబంధించి బ్యాంకు వివరాలను కూడా వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. పట్టణాలలో గాని గ్రామ పంచాయితీలలోగాని ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ లు తప్పనిసరిగా వస్తు సేవల పన్ను చెల్లించాల్సి ఉంటుందని అటువంటి వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. అలాగే పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, గనులు భూగర్భ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ ఏర్పాటై ఉమ్మడిగా వాహనాలను తనిఖీ చేసి వస్తు సేవల పన్ను వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా వృత్తి పన్ను వసూలు చేస్తున్నారా లేదా విచారించి అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, అదనపు ఎస్పీ వి నాయుడు, వాణిజ్య పనుల శాఖ సహాయ కమిషనర్లు సౌమ్య, జగదీష్, రాజకుమార్, డిపిఓ డాక్టర్ జె అరుణ, డిఎస్ఓ మోహన్ బాబు జెడ్పి డిప్యూటీ సీఎం సిఈఓ ఆనంద్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్పందించే హృదయం... పరిమళించిన దాతృత్వం..



పులిచెర్ల, ఫిబ్రవరి 24,(నేటి శుభోదయ) :ఉన్నత విద్యావంతులు, చదువు విలువ తెలిసిన వారు.. సమాజ అభివృద్ధికి సేవ చేయాలని మనసున్న మంచివారు, సొంత ఊరు కాదు, చదువుకున్న బడి కాదు, అయినా.. ఒక చిన్న సహాయం వారి దృష్టికి రావడం స్పందించే హృదయం ఉండడంతో దాతృత్వం చాటుకుని విద్యార్థుల మనసులలో పరిమళించారు. ఆ దంపతులు చిత్తూరుకు చెందిన డింపు ప్రియ, ఓంకార్ దంపతులు అమెరికాలో స్థిరపడ్డారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు విద్యాసాగర్ తమ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ అభివృద్ధి చేయాలని డింపు ప్రియ, ఓంకార్ దంపతుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ దంపతులు వెంటనే సైన్స్ ల్యాబ్ అభివృద్ధి కొరకు రూ. 50,000 ఆర్థిక సహాయం అందించి. ప్రభుత్వ పాఠశాలల పట్ల తమకున్న గొప్ప నిబద్ధతను చాటుకున్నారు. పాఠశాలకు విరాళం అందించిన డింపు ప్రియ ఓంకార్ దంపతులను పాఠశాల హెచ్ఎం లోకనాథరెడ్డి, ఉపాధ్యాయులు షరీఫ్ సాహెబ్, బాలాజీ నాయుడు, గోపి, జయచంద్ర నాయుడు, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, అభినందించారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, ఫిబ్రవరి 24,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం సప్తమి తర్వాత అష్టమి వస్తుంది సంప్రదాయ ప్రకారం మంగళవారం అష్టమి కలిసి వస్తే చాలా మంచిదని ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ. తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి

పులిచెర్ల, ఫిబ్రవరి 24,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం. మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రి ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా మంగళంపేటకు చెందిన సానే రామచంద్రయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు వాహన సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# ఈ నెల 25 న, 'వెలుగొండ ప్రాజెక్టు' కు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని సమీక్షిస్తున్న చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్







కోదకొండ

నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); ఈనెల 25 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా వెలుగొండ ప్రాజెక్టుకు విచ్చేయుచున్నారు. అక్కడి ప్రాజెక్టు పనితీరు కార్యక్రమాలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్), రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ మంగళవారం సమీక్షించారు. ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు, మార్కాపురం జిల్లా ఎస్పీ తదితర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రోగ్రాం కార్యక్రమాల నిర్వహణపై పెందుర్తి వెంకటేష్ తగు సూచనలు, ఆదేశాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఆయన దగ్గరుండి కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ పర్యవేక్షిస్తున్నారు.

# అంగన్వాడీ వేతనాలు పెంచాలి

## - ఏఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు డిమాండ్





నే టి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి :రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని అన్ని ప్రాంతాల్లో అంగన్వాడీల రిలే దీక్షలు రెండవ రోజు కూడా కొనసాగుతున్నది అందులో భాగంగా మన నగరి సిడిపిఓ కార్యాలయం దగ్గర అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు వనితా లక్ష్మీదేవి అధ్యక్షతన కొనసాగుతున్నది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ధనకోటి కస్తూరి షీలా మునెమ్మ శాంతి ఎఐటియుసి నాయకులు సుబ్రమణ్యం పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024 డిసెంబర్ నెలలో దాదాపు 42 రోజులపాటు అంగన్వాడీలు వేతనాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న అప్పటి కోట మీ ప్రభుత్వం నాయకులు మేము అధికారంలోకి వస్తే తప్పకుండా అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు వేతనాలు పెంచకుండా అంగన్వాడీ లో ఏ సమస్యలు కూడా పరిష్కరించలేదని కావున అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయేంతవరకుఎంతవరకు నిరసనలు కొనసాగుతాయని పేర్కొన్నారు

**ప్రధానమైన డిమాండ్లు**

అంగన్వాడీలకు వేతనాల పెంపు గ్రాట్యూటీ అమలు చేయాలని మినీ అంగన్వాడీలకు మెయిన్ అంగన్వాడీలుగా అందరికీ అవకాశం ఇవ్వాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని మే నెలలో అంగన్వాడీలకు వేసవి సెలవులు ప్రకటించాలని తదితర డిమాండ్లతో అంగన్వాడీల రెండవ రోజు రాష్ట్రవ్యాప్తంగా రిలే దీక్షలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుబ్రహ్మణ్యం ధనకోటి షీలా కస్తూరి మునెమ్మ లక్ష్మీదేవి వనిత మలర్ చిట్టెమ్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మేలో ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహా సభలు

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య





ఏలూరు, నేటి శుభోదయ : మే నెలలో ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య చెప్పారు. ఏలూరులోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే రైతు సంఘం రాష్ట్ర మహాసభలు రాష్ట్రంలోని రైతాంగాన్ని మరింత ఐక్యం చేసే విధంగా ఈసారి ఏలూరులో నిర్వహించేందుకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని ప్రకటించారు. ఈ మహాసభల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం వలన మన వ్యవసాయం రంగం మరింత సంక్షోభంలో కూరుకు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా నుండి 13 రకాల పంటలు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అయితే ఆయా పంటల ధరలు పడిపోతాయని చెప్పారు. వ్యవసాయ నష్టాలతో ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పది రకాల చట్టాలు తీసుకువచ్చిందని చెప్పారు. విత్తన చట్టం, విద్యుత్ చట్టం, డిజిటల్ అగ్రి మిషన్, వ్యవసాయం మార్కెట్ చట్టాలు వంటివి అన్నీ కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలేనని విమర్శించారు. రైతులు కోరుతున్న మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావడం లేదన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటం తప్ప మరో మార్గం లేదని అందుకు రైతాంగం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రైవేట్ మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం రవాణా కిరాయిలు, హమాలీ చార్జీలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా అప్పారావు, సున్నా వెంకట్రావు, లావేటి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత మేల్, ఫిమేల్ సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి

## ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

కూనవరం:- ఫిబ్రవరి 24: (నేటి శుభోదయం ) ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ జోన్ 2 వారికి వినతి పత్రాన్ని మంగళవారం అందించడం జరిగింది ఏజెన్సీ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఖాళీ గా ఉన్న ఆడ, మగ,సూపర్వైజర్ పోస్ట్ లను భర్తీ చేయాలని రీజినల్ డైరెక్టర్ సూపరింటెండెంట్ కి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది, సూపర్వైజర్ పోస్టుల భర్తీ చేయడం వలన ఉద్యోగుల మధ్యన సమన్వయం మంచిగా ఉంటుంది అలాగే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగలను ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులతోనే భర్తీ చెయ్యాలని కోరడం జరిగింది, అలా జరగని పరిస్తితిలో ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు యూనిటీ గా ఉండాల్సిన అవసరం ఉందని అలా ఉండకుండా వేరే యూనియన్ ల మాయలో పడి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు,ఏజెన్సీ ప్రాంత మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ఉద్యోగులకు ఎప్పుడు




అందుబాటులోనే ఉంటున్నారని అసోసియేషన్ వారికి సమస్యలు చెప్పి పరిష్కరించడానికి ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం వేంకటేశ్వర రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీ రాములు దొర, పోలవరం జిల్లా మహిళా నాయకులు జి చంద్రమ్మ, ఆత్రం రోజారామనీ ,ఏలూరు జిల్లా మహిళా నాయకులు కోటం. సువర్ణ, టి వెంకటలక్ష్మి, యం వి మహాలక్ష్మి, బి సుజాత, జి.గంగాదేవి, కె. వెంకటలక్ష్మి, పి వెంకటలక్ష్మి పాల్గొన్నారు

## చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 24 (బేతురంగా,నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు కనీస వేతనం అమలు వేసవి సెలవులు సంక్షేమ పథకాలు అమలు చేయాలి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనసమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మార్చి రెండవ తేదీన విజయవాడ వేదికగా మహా ధర్నా చేపడతాం అంటున్నా అంగన్వాడి కార్యకర్తలు

## అంగన్‌వాడీల ఆవేదన

### ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష



కూనవరం: ఫిబ్రవరి: (నేటి శుభోదయం) : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కూనవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పలు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 26,000/- వేతనం చెల్లించాలి.

గ్రాడ్యుటీ సెలవులు: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలి మరియు వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ సౌకర్యం కల్పించాలి.

మినీ వర్కర్ల సమస్యలు: క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి.అంగన్‌వాడీ పిల్లలకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయడంతో పాటు, లబ్ధిదారులకు ఇచ్చే బియ్యం, పప్పు, నూనె పరిమాణాన్ని పెంచాలి.?నియామకాలు: పెండింగ్‌లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

**ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**

తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, కొమరం రామకృష్ణ, గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ, సర్పంచ్ నాగమణి, వెంకమ్మ, ఎంపీటీసీ అమ్మాజి మరియు అంగన్‌వాడీ ప్రతినిధులు లక్ష్మి ప్రసన్న, ముత్తమ్మ, శ్రీదేవి, లలిత తదితరులు పాల్గొన్నారు


## సిబ్బంది లేక బోసిపోయిన ఉపాధి కార్యాలయం




పులిచెర్ల, ఫిబ్రవరి 24,(నేటి శుభోదయ) :అమ్మ గంగమ్మ తల్లి, కష్టాలు ఎక్కువైపోయాయి.. మమ్మల్ని కాపాడు అంటూ. ముకుమ్మడిగా ఉపాధి సిబ్బంది మంగళవారం బోయకొండ గంగమ్మ ఆలయ దర్శనానికి. వెళ్లారు.. వివరాల్లోకి వెళితే. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండల ఉపాధి హామీ పథకం కార్యాలయం మంగళవారం మూతపడింది. సాధారణంగా సెలవు రోజుల్లోనే ప్రభుత్వ కార్యాలయం మూతపడతాయి. అయితే ఉపాధి సిబ్బంది ఎటువంటి సెలవు లేకుండా అందరూ బోయకొండకు వెళ్లడంతో కార్యాలయం మూతపడింది. వివిధ పనుల కోసం ఉపాధి ఆఫీసుకు వచ్చిన గ్రామస్తులకు కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో ఈరోజు ఏమి సెలవు కాదే అంటూ నిరాశతో వెళ్లారు, కార్యాలయంలో ఉపాధి సిబ్బంది లేని విషయాన్ని ఎంపీడీవో రాజశేఖర్ బాబు ను నేటి శుభోదయ పత్రిక విలేకరి వివరణ కోరగా ఈరోజు ఎవరు సెలవు పెట్టలేదని తెలిపారు.

## జగ్గయ్యపేటలో విద్యుత్ చోరీలపై చర్యలు







ఎన్టీఆర్ జిల్లా,జగ్గయ్యపేట, ఫిబ్రవరి 24: జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ స్థలంలో అక్రమంగా ప్రభుత్వ విద్యుత్ వినియోగం జరుగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సర్వే నంబర్ 164/2లో కొందరు వ్యక్తులు విద్యుత్ శాఖ అనుమతి లేకుండా డైరెక్ట్‌గా తీగలపై నుంచి కరెంటు తీసుకొని వాడుతున్నట్లు సమాచారం అందడంతో విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మధ్యవర్తుల సమక్షంలో స్థలాన్ని పరిశీలించిన అధికారులు అక్రమంగా వేసిన కరెంటు వైరును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తులపై విద్యుత్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను, ముఖ్యంగా విద్యుత్ సరఫరాను అక్రమంగా వినియోగించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వానికి నష్టమే కాకుండా ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ వినియోగాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.స్థానికులు విద్యుత్ శాఖ చర్యలను అభినందిస్తూ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఇలాంటి చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు..!






వెల్దుర్తి: ఆర్ సి ఇన్చార్జి ఫిబ్రవరి 24 ;నేటి శుభోదయ : మండల పరిధిలోని మండాది గ్రామంలో కొలువుదీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం పొద్దుపోయే వరకు జరిగిన ఉత్సవాల్లో ఆమె పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా గ్రామ పెద్దలు, కూటమి పార్టీల నాయకులు శోభారాణికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్లకల్లు గ్రామంలో విజయవాడ రోడ్డు లో బ్రిడ్జి పక్కన రోడ్డుమీద అధ్వానంగా మారిన పరిస్థితి

### - ఈ విషయాన్ని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు సంబంధిత అధికారులు





ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 24 (బేతురంగా,నేటి శుభోదయ) జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలోని విజయవాడ రోడ్డు హైస్కూల్ వెళ్లే రోడ్డు దగ్గర దుర్గాంతం వెదజల్లుతున్న చెత్త నిర్వాహన కు స్కూల్ కెళ్లే పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు నేషనల్ హైవే అండ్ పాస్ నుండి 500 నుంచి 1000 మంది నడక చేస్తున్న విద్యార్థులు గ్రామ ప్రజలు ఇబ్బందులు ఈ ఇబ్బందులను దీనికి సంబంధించిన హైవే రూల్స్ డిపార్ట్మెంట్ మరియు ఆర్ అండ్ బీ. అధికారులు దానిన్ని పట్టించుకోకుండా కనీసం పరిశీలించకుండా గ్రామపంచాయతీ వారు కూడా మరియు ఉన్నత అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు అని చిల్లకల్లు గ్రామానికి సంబంధించిన ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పట్టించుకోని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు హైవే మీద నిరసన వ్యక్తం చేయడానికి మేము సిద్ధమని చిల్లకల్లు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు విద్యార్థి తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తామని తెలియజేశారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- టూ టౌన్ సీఐ హనీష్ హెచ్చరిక -రహదారులపై వాహనాలు నడపాలంటే 18 ఏళ్లు నిండాల్సిందే.**

**-గుడివాడలో మైనర్లపై ప్రత్యేక నిఘా. -మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు**

**-మోటార్ వెహికల్ చట్టం 1988 ప్రకారం.ఉల్లంగిస్తే కఠిన చర్యలు, జరిమానా, జైలు శిక్ష కూడా.**

**-రాష్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్, బుల్లెట్ షాట్స్ వంటి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే హార్న్లు - వాహనాలు సీజ్ చేస్తాం**





మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సి. ఐ.హనీష్ హెచ్చరించారు. మంగళవారం బ్యాంకు ఆఫ్ ఇండియా సెంటర్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఒక్కసారి జరిమానా వేసిన మైనర్ చోదకులు మరొకసారి దొరికితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు, భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని తెలిపారు. వాహనాల పత్రాలు లేని వారికి జరిమానాలు విధించి, పెండింగ్ చాలనాలపై చర్యలు తీసుకున్నారు. రహదారులపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు మోటార్ వెహికల్ చట్టం-1988ను పాటించాలని సీఐ హనీష్ సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, నడిపే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ప్రజలకు భయభ్రాంతులకు గురి చేసే ద్విచక్ర వాహనాలపై స్టంట్స్, పెద్ద పెద్ద శబ్దాలు చేసే హార్న్లు బిగించి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన నంబర్ ప్లేట్ మాత్రమే బిగించుకోవాలని, ప్రతి డాక్యుమెంట్ ఉండాలని, గడువు తీరిన వాటిని వెంటనే రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, నడిపితే జరిమానాలు విధిస్తామని అన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ చాలా ముఖ్యమని, ప్రమాద సమయంలో అది ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. తనిఖీల్లో ఎస్ఐ లోవరాజు, శిరీష సిబ్బంది పాల్గొన్నారు.బి

# పెనుగంచిప్రోలు 108 సిబ్బందికి ప్రశంసలు




ఎన్టీఆర్ జిల్లా,పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 24 (బేతురంగా, నేటి శుభోదయ) : పెనుగంచిప్రోలు గ్రామంలో బిక్షాటన చేసే వృద్ధ మహిళ ని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టగా గాయాలు అయి రోడ్డు పై పడి ఉన్న తనను చూసిన 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఎటువంటి సమాచారం లేకపోయినా అటుగా వెళ్తు చూసి వెంటనే ప్రథమ చికిత్స చేశారు,వీరు చేసిన పనిని చూసి గ్రామ ప్రజలు వీరికి ప్రశంసలు అందజేశారు

# దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## - శెట్టిబలిజ కార్పొరేషన్ డిమాండ్
## - శెట్టిబలిజల అభ్యున్నతికి ఎన్డీయే కూటమి కృషి. గొల్లపూడి బీసీ భవన్‌లో బోర్డు సమావేశం






విజయవాడ, ఫిబ్రవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్‌లో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల కీలక సమావేశం జరిగింది.శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన, కార్పొరేషన్ ఎం.డి జి. భీమశంకరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కులస్తుల అభ్యున్నతి కోసం 15 ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలోని ప్రధాన తీర్మానాలు చేశారు. అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం బోడకుర్రు నుండి పసర్లపూడి వెళ్లే బ్రిడ్జికి శెట్టిబలిజల ప్రముఖ నేత దొమ్మేటి వెంకటరెడ్డి పేరు పెట్టాలని తీర్మానించారు.

**అధికారిక జయంతి**

శెట్టిబలిజ జాతి ముద్దుబిడ్డ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని (మార్చి 23) ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తీర్మానం చేశారు.

**విద్యార్థులకు ప్రోత్సాహం**

పదో తరగతి నుండి డిగ్రీ పూర్తి చేసిన శెట్టిబలిజ కులానికి చెందిన విద్యార్థులకు 'ఆదరణ' పథకం కింద బైక్‌లు పంపిణీ చేయాలని బోర్డు నిర్ణయించింది. బోర్డు మీటింగ్ అనంతరం కుడుపూడి సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.?శెట్టిబలిజల పట్ల ఎన్డీయే ప్రభుత్వం చూపుతున్న ఆదరణను ఆయన కొనియాడారు. "మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, లైసెన్స్ ఫీజులో 50 శాతం సబ్సిడీ ఇచ్చి శెట్టిబలిజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కృషి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే" అని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్, లోకేష్‌లకు శెట్టిబలిజ కులస్తులంటే ఎంతో ప్రేమని, దానికి ఈ నిర్ణయాలే నిదర్శనమని సత్తిబాబు కొనియాడారు.

# జనసైనికులకు వీరమహిళలకు అండగా ఉండేందుకే సభ్యత్వ నమోదు

## -బూరగడ్డ శ్రీకాంత్



గుడివాడ, ఫిబ్రవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జనసైనికులకు వీరమహిళలకు అండగా నిలిచేందుకు, వారి జీవితాలకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో, వారిని కొత్తతరం నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కేవలం రు.5 లక్షల ప్రమాద బీమా మాత్రమే కాకుండా, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించే అవకాశాలు ఈ ఉద్యమి సభ్యత్వం కల్పించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, ఐ. టి. కోఆర్డినేటర్ చింత రామకృష్ణ, సుంకర వెంకట్, వై శ్రీనివాస రావు, షేక్ మీరాషరిఫ్, దుర్గ రావు మరియు వీరమహిళలు కళ్యాణి, దుర్గా, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నూతన ఒరవడి

## -చెత్తకు విలువ కల్పిస్తూ 20 రకాల నిత్యవసర వస్తువుల పంపిణీ....
## -జగ్గయ్యపేట నియోజకవర్గంలో స్వచ్ఛ రథాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)







ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట,ఫిబ్రవరి 24 (బేతురంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ లో వినాయకుడి గుడి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వచ్ఛ రథం (వాహనం) ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు వ్యర్థాలకు విలువ కల్పించి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చే స్వచ్ఛ రథం వాహనానికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వ్యర్థాలను ఇస్తే వాటిని తూకం వేస్తారని తెలిపారు. ఆ వ్యర్థాల విలువకు సమానమైన నగదును లెక్కించి..... దానికి బదులుగా సబ్బులు టూత్ పేస్టులు ఉల్లిపాయలు వంటి సుమారు 20 రకాల నిత్యావసర సరుకులు అక్కడికక్కడే అందజేస్తారని వెల్లడించారు.

గ్రామాలను చెత్తరహితంగా మారడం ప్రజలకు ఇంటి వద్ద సరుకులు అందించడం వాహనదారులకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం విజయం సాధించింది అన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ రథం - స్వచ్ఛ సంకల్పం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో +. నితిన్ గారు,ాజూ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు ,జుూ షేక్ ఖాసిం మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి

## -గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు




విజయవాడ, ఫిబ్రవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారంపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగిందని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు వివరించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవమైన వేంకటేశ్వర స్వామికి సమర్పించే నైవేద్యం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన అపచారం క్షమించరానిదని మండిపడ్డారు. 1715లో లడ్డు ప్రసాదం ప్రారంభమైనప్పటి నుండి మొగలులు, బ్రిటిష్ వారు, నిజాం నవాబులు సైతం ఆలయ సంప్రదాయాల్లో జోక్యం చేసుకోలేదని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పాలించినా, ఏ ఒక్కరూ కూడా స్వామివారి ప్రసాదం విషయంలో ఇలాంటి దుస్సాహసానికి ఒడిగట్టలేదని, కానీ గత ఐదేళ్ల పాలనలో పవిత్రమైన నెయ్యికి బదులు రసాయనాలు వాడటం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన టీటీడీ చైర్మన్లు, బోర్డు సభ్యుల పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో చదలవాడ కృష్ణమూర్తి వంటి వారు చైర్మన్‌గా ఉన్నప్పుడు దాతలకు గౌరవం ఉండేదని, కానీ వైవీ సుబ్బారెడ్డి హయాంలో విరాళాలు ఇచ్చేందుకు వెళ్లినా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. ఈ కల్తీ వ్యవహారంలో గత బోర్డు పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని యార్లగడ్డ సూచించారు. టీటీడీనే స్వయంగా వేల సంఖ్యలో ఆవులను పోషించి, స్వామివారి కైంకర్యాలకు కావాల్సిన నెయ్యిని సొంతంగా తయారు చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న ఒంగోలు గిత్తలు, దేశవాళీ ఆవులను టీటీడీ సంరక్షించాలని కోరారు. భక్తులు గోదానాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, దీనివల్ల అటు గోసంరక్షణ, ఇటు పవిత్రమైన ప్రసాదం రెండూ లభిస్తాయని చెప్పారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగడం బాధాకరమని, వైసీపీ నాయకులు దేవుడి ఫోటోలు పట్టుకుని చెప్పులతో నిరసనలు తెలపడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ప్రభుత్వం త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తుందని, ఆ తర్వాత దైవానికి సంబంధించిన విషయాలపై రాజకీయ విమర్శలు ఆపి, ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# పునర్వికకు పునర్జన్మ కోసం చందాలు వసూళ్లు




గోకవరం-నేటిసుబోదయ : పునర్వికకు పునర్జన్మ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గోకవరం మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గు నీ పే భరత్, యువత ఆధ్వర్యంలో చందా వసూలు కార్యక్రమం చేపట్టారు. సోమవారంగోకవరంలో 26,600వేలు రూపాయలు చందా రూపంలో వసూలు చేసారు. అదేవిధంగా స్థానిక ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు3400రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మొత్తం 30 వేల రూపాయలు వసూళ్లు అయినవి,ఆ డబ్బును సోమవారం గోకవరం తాసిల్దార్ రామకృష్ణ చేతుల మీదగా పునర్విక కు చేరేలా అప్పగించడం అయినదని పాలూరి బోసుబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గనిపే భరత్ తెలిపారు.

# షటిల్ కోర్టు స్థలాన్ని శుభ్రం చేసిన జె.సి. అభిమానులు



యాడికి ఫిబ్రవరి 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల యువత అభ్యర్థనల మేరకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఎంతో కాలం నుండి వివాదాస్పదంగా మారిన ఎన్జీవోలకు ఇచ్చిన షటిల్ కోర్టు స్థలాన్ని ఆయన అభిమానులు మరియు తెలుగుదేశం నాయకులు ఆ స్థలం నందు పేరుకుపోయిన ముల్లకంపలను, చెత్తాచెదారములను,పాత కట్టడాలను, పడిపోయిన మట్టి కుప్పలను దాదాపు రెండు రోజులలో 17 గంటలపాటు జెసిబి మరియు ట్రాక్టర్ల సహాయంతో 140 ట్రిప్పుల వ్యర్థాలను తొలగించి క్రీడాకారులకు అనువుగా స్థలాన్ని శుభ్రం చేయించడం జరిగింది. షటిల్ క్రీడాకారులు నాగార్జున,జన,ప్రసాద్, మధు,మణి,కుమార్ మాట్లాడుతూ షటిల్ ఆడుకునేందుకు అనువుగా స్థలాన్ని తయారు ఇచ్చినందుకు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ,బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ,జనసేన ఉపాధ్యక్షుడు జాకీర్, రామచంద్ర, సుభాన్, మాయకుంట్ల నారాయణస్వామి గుండా నారాయణస్వామి, అన్నం శీనా,నంద్యాల రామాంజనేయులు, రాజు, మేకల రామాంజి, బోయ పాండు, ప్రసాద్,రవి, చాంద్ బాషా, పల్లా శివ, చందు, శివ కోటి, కుమార్ యువరాజ్,వెంకటాద్రి,నాగార్జున, కుమారస్వామి, జన పాల్గొన్నారు..

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ కీర్తి కిరీటం విశాఖపట్నం

**-శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి -విశాఖ పరిసర ప్రాంత అభివృద్ధికి రూ. 8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు కుదుర్చుకున్నామని స్పష్టం -హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అంతర్జాతీయ స్థాయిగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్న మంత్రి దుర్గేష్ -సీ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించామని వివరణ -విశాఖను అడ్వెంచర్, యాంకర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**-విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను మూడు పర్యాటక హబ్ లుకా చేయాలన్నదే తమ లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్**



విజయవాడ, ఫిబ్రవరి 24 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖపట్నం ఒక కలికుతురాయి అని, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు.నూతన పర్యాటక పాలసీ (2024-29)తో విశాఖను యాంకర్ హబ్‌గా చేస్తూ 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం థీమాటిక్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 8,650 కోట్ల విలువైన 50 ఒప్పందాలు కుదిరాయని, తద్వారా ఒబెరాయ్, తాజ్, మేఫెర్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రముఖ హోటల్ సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. అదే విధంగా స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డులో 16 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించిందన్నారు. తద్వారా విశాఖలో 2858 రూమ్ ల ఏర్పాటుకు రూ.4098 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ. 54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ. 28.87 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, భీమిలి దగ్గర గోస్తనీ బ్యాక్ వాటర్స్ తదితర ప్రాంతాల్లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ప్రారంభమయ్యాయన్నారు. 6 నెలల్లో 25 కంటే ఎక్కువ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు.విశాఖలో ప్రభుత్వం, ట్రావెల్ మార్ట్ తో కలిసి సమీపంలోని తొట్ల కొండ, బావికొండ లను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోందన్నారు. విశాఖ-భువనేశ్వర్- కోల్‌కత్తా, విశాఖపట్నం- చెన్నై-ట్యూటికోరన్ ను సీ క్రూజ్ సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశామన్నారు. విశాఖ-అరకు సీ ప్లేన్, హెలీ టూరిజం, విశాఖ-చెన్నై-పుదచ్చేరి క్రూజ్ సర్వీసులను బలోపేతం చేస్తున్నామన్నారు.హైదరాబాద్ – విశాఖపట్నం మధ్యలో క్యారవాన్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ మధ్య కాలంలో క్యారవాన్ పాలసీని కూడా తెచ్చామన్నారు. తద్వారా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్క్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో విశాఖ నుండి భీమిలీకి మధ్య ఉన్న సందర్శక ప్రాంతాలన్నీ పర్యాటకుడు సందర్శించేలా ప్రారంభించబడిన హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల ద్వారా సత్ఫలితాలొస్తున్నాయన్నారు. భారత్ మండపం తరహాలో ఏపీలో ఆంధ్రా మండపాన్ని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. తద్వారా విశాఖలోని బీచ్ లను అభివృద్ధి చేయాలని, విశాఖలోని ఎకనమిక్ రీజియన్ క్రింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి ఊతమిచ్చినట్లైందన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేలా హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానం తీసుకొచ్చి 490 హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**సీఆర్ జెడ్ నిబంధనలపై స్పష్టత**

ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు కోరిన విధంగా బీచ్ రోడ్డులో నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న సీఆర్ జెడ్ జోన్ 3 నుండి జోన్ 2కి మార్చే అంశాన్ని అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.'సీఆర్ జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పర్యాటకులు విదేశాలకు వెళ్లకుండా విశాఖలోనే అంతర్జాతీయ స్థాయి ఎంటర్ టైన్ మెంట్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని మళ్లీ పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ క్రమంలో విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను మూడు హబ్ లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి తాము చేస్తున్న కృషి, ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు.రాబోయేరోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పర్యాటక కార్యక్రమాలు చేపట్టి పర్యాటకాభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

# కొత్తపల్లి, గుమ్మళ్ళదొడ్డిలో గృహ నిర్మాణ లేఔట్లను సందర్శించిన జిల్లా హౌసింగ్ పీడీ నాతి బుజ్జి





గోకవరం-నేటిసుబోదయ. గోకవరంమండలంలోని కొత్తపల్లి, గుమ్మళ్ళదొడ్డి గ్రామాలలో గృహ నిర్మాణ లేఔట్లను మంగళవారం రాజమండ్రి జిల్లా హౌసింగ్ పిడి నాతి బుజ్జి సందర్శించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కొత్తపల్లి గుమ్మళ్ళ దొడ్డి గృహ నిర్మాణ లేఔట్లలో ప్రస్తుతం బేస్మెంట్ లెవెల్ లో- 102, రూఫ్ లెవెల్ లో - 6 ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమావేసమై త్వరితగతిన గృహ నిర్మాణ పూర్తి చేయాలని చేసిన వారికి వెంటనే బిల్స్ ఐదు రోజుల్లో బిల్స్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుమ్మళ్ళ దొడ్డి లేఔట్ కు సరైన రహదారి మార్గం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లగా వారు రాజమండ్రి, రంపచోవడం నేషనల్ హైవే రోడ్ లో బాబాజీ పేట నుండి నేరుగా గృహ నిర్మాణ లేఔట్ కి మార్గం ఏర్పాటు చేసి 2.50 లక్షలు మండల పరిషత్ నిధులతో గ్రావెల్ రోడ్డు ప్రస్తుతం నిర్మిస్తున్నారన్నారు. కొత్తపల్లి గుమ్మళ్లదొడి లేఔట్లలో స్థలాల ఉన్నవారు త్వరగా గృహ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం గోవిందు, హౌసింగ్ డిఇ రామారావు, ఏఈ సాయిబాబా, ఏపీఓ అప్పలరాజు, ఏపీఎం జయంత్ రాజు, కార్యదర్శి రమేష్, విఆర్వో, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి





పులిచెర్ల, ఫిబ్రవరి 24,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లి పంచాయతీ నల్లగుట్టపల్లికి చెందిన నీలేష్ వివాహ వేడుకలు మంగళవారం పీలేరు టిటిడి కళ్యాణమండపంలో జరిగాయి. వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల ఎంపిపి సురేంద్రనాథ రెడ్డి, పులిచెర్ల వైసీపీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పీలేరు జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ సెక్రటరీ నియమించండి..



కూనవరం -: ఫిబ్రవరి24: (నేటి శుభోదయం) -మండలంలోని పెద్దార్కూర్ పంచాయతీ లో పర్మనెంట్ సెక్రటరీ నియమించాలని స్థానిక సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ అమ్మాజి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరావు కి వినతిపత్రం అందజేశారు. 10 నెలల కాలంగా లింగాపురం సెక్రటరీ గా ఉన్నా రాజకుమార్ పెద్దార్కూర్ పంచాయతీ కి విధులు నిర్వర్తిస్తున్నాడని అక్కడి చాలా దూరం ఉండడం వల్ల పంచాయితీ పరిధిలోని ఉన్న ప్రజలకు మంచినీటి సమస్యలు, శానిటేషన్ వంటి వాటిని పరిష్కారం చేయడంలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇదే పెద్దార్కూర్ పంచాయితీ లో ఉండవల్సిన సెక్రటరీ ని డిప్టేషన్ వెళ్లడం జరిగిందని అన్నారు.దాని వల్ల రాజు కుమార్ కు అదనపు బాధ్యత లు తీసుకోవడం జరిగిందని అన్నారు.తక్షణమే పర్మనెంట్ సెక్రటరీ ని నియమించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీటీసీ మేకల నాగేశ్వరావు, గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, కూటూరు సర్పంచ్ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పశువైద్య వ్యవస్థను బలోపేతం చేయాలి

**- మండలానికి ఒక పశువైద్యశాల ఏర్పాటు చేయాలి**
**-విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**
**-చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశు అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలి : యార్లగడ్డ**
**-వెటర్నరీ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకురావాలి**



విజయవాడ, ఫిబ్రవరి 24 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశుసంవర్ధక శాఖ పనితీరు పశువుల సంరక్షణపై సుదీర్ఘంగా మాట్లాడారు. రాష్ట్రంలో వెటర్నరీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, బ్రిటిష్ కాలంలో బాగున్న ఈ వ్యవస్థ కాలక్రమేణా ప్రాధాన్యతలు మారి బలహీనపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశువైద్యశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, కేవలం గోపాల మిత్రలు, పారామెడికల్ టీమ్‌లతోనే వ్యవస్థ నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక పశు వైద్యశాలను ఏర్పాటు చేసి, తగినంత మంది డాక్టర్లను నియమించకపోతే భవిష్యత్తులో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గన్నవరం ఎయిర్‌పోర్ట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ భవన ప్రహరీ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, విదేశీ ప్రతినిధులు వచ్చినప్పుడు అది మన రాష్ట్ర పరువు తీసేలా ఉందని విమర్శించారు. గత సమావేశాల్లో మంత్రి హామీ ఇచ్చినట్లుగా, వెంటనే నిధులు కేటాయించి ఆ ఆసుపత్రిని ఆధునీకరించాలని కోరారు. 2019-24 మధ్య కాలంలో పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఆ సమయంలో స్థానిక నేతలు, కొందరు అధికారులు మరియు పోలీసుల అండతో ఒంగోలు గిత్తలు, ఆవులను అక్రమంగా కలకత్తా మీదుగా బంగ్లాదేశ్‌కు తరలించారని ఆరోపించారు. లక్షలాది రూపాయల విలువైన పశువులను తక్కువ ధరకే కొనుగోలు చేసి అక్రమ రవాణాకు పాల్పడ్డారని, దీనివల్ల రాష్ట్రంలో పశుసంపద తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెంటనే చెక్ పోస్టులను బలోపేతం చేసి, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని, వెటర్నరీ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకురావాలని యార్లగడ్డ వెంకట్రావు సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# 22ఎ పరిధిలో చేర్చిన భూముల విడుదలకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం ...యాగంటి..!!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 24(నేటి శుభోదయం) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం మరియు 22ఎ బాధితులకు ఎంతగానో సంతోషకరమైన విషయమని వెల్లడించారు..ఎన్నో సంవత్సరాల నుండి పేద మరియు మధ్య తరగతి ప్రజల యొక్క ఇళ్ల స్థలాలు మరియు పంట భూములు 22ఎ కింద ఉండిపోయాయి అని 2019 వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల మీద కక్ష సాధింపులో భాగంగా వారికున్న భూములను కూడా 22ఎ కింద చేర్చిన ఘనత వైసిపి పార్టీది అని వెల్లడించారు.. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలిప్యాడ్ నిర్మాణానికి రైతు భూమి ఇవ్వనందున అధికార అహంకారంతో ఆ రైతు భూమిని 22 ఎ కింద చేర్చి హెలిపాడ్ నిర్మించి వాడుకున్న ఘనత వైసిపి పార్టీది వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది కాదా అని వైసిపి పార్టీని ప్రశ్నించారు.. ఇలాంటివి రాష్ట్రంలో వైసీపీ నాయకులు వారికి ఇష్టం లేని వ్యక్తుల వ్యవసాయ భూములను,ఇళ్ల స్థలాలను మరియు కూటమి నాయకుల భూములు కక్ష సాధింపు లో భాగంగా 22ఎ చేర్చి రాష్ట్ర ప్రజలని ఇబ్బంది పెట్టి మానసిక వేదనకు గురిచేసింది గత వైసిపి పార్టీ అని వెల్లడించారు..కూటమి పార్టీ లు అధికారంలోకి వచ్చినా తరవాత గత వైసిపి ప్రభుత్వం లో నిబంధనలకు విరుద్ధంగా 22 ఎ కింద చేర్చిన భూములను విముక్తి కలిగించాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.. ఈ విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమానికి మరియు రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపిస్తుందని రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.. ఇప్పటివరకు 22ఎ కింద పడ్డ ప్రైవేట్ భూముల యజమానులు కూడా రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరిగినా కూడా 22 ఎ నుండి వారి భూముల మరియు ఇళ్ల స్థలాలు తొలగించనందున ఎన్నో ఇబ్బందులు పడ్డారని అలాగే వారి స్థలాలలో ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు లోన్లు మరియు పంట రుణాలకు పొందే అవకాశం లేకుండా ఉన్నారని వాటన్నిటినీ కూటమి ప్రభుత్వం 22ఎ నుండి తొలగించి రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసిందని ఆనందం వ్యక్తం చేశారు..22ఎ భూములను నిబంధనలు ప్రకారం తొలగించే అధికారం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్డీవో అధికారికి ఇవ్వడం రాష్ట్ర ప్రజలందరికీ చాలా సౌకర్యమైన నిర్ణయం అని యాగంటి మల్లికార్జున రావు గారు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.. నిత్యం రెవిన్యూ సమస్యలతో రెవిన్యూ ఆఫీసుకు వచ్చే ప్రజల సమస్యలను నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రజల సమస్యలను పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి సహకరించాలి అని రెవిన్యూ అధికారులను కోరారు.. అలాగే ప్రభుత్వం 22ఎ నిబంధనను సడలించిన దృష్ట్యా రెవిన్యూ అధికారులు కూడా మానవత దృక్పథంతో 22ఎ బాధితులను ఇచ్చిన పిటిషన్లను సడలించిన నూతన నిబంధనను ప్రకారం వెంటనే పరిష్కరించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడేలా చేసి రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందాలని రాష్ట్ర రెవిన్యూ అధికారులను యాగంటి గారు కోరారు..

# నంద్యాల జిల్లా లో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట..







నేటి శుభోదయ నంద్యాల :నంద్యాల జిల్లా ప్రతినిధి :ఫిబ్రవరి 24 న్యూస్ కీలక నిర్ణయాల దిశగా జనసేన పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా ఆర్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి.... జనసేన పార్టీ నంద్యాల జిల్లా లో ఆర్లగడ్డ నియోజకవర్గాని కి చెందిన "ఇరిగెల" కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం అందుకు అనుగుణంగా చర్యలు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాలువెల్లడించాయి స్థానిక సంస్థలు, నంద్యాల జిల్లా "ఇరిగెల" కుటుంబానికిజనసేన పార్టీ ల్లో సరైన ప్రతినిధిత్వం కల్పించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతున్నది ఆశభావం వ్యక్తం చేశారు అలాగే నంద్యాల జిల్లాలో "ఇరిగెల" కుటుంబ రాజకీయంగా జిల్లాలో బలమైన కుటుంబం కావడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల్లో జనసేన పార్టీ నాయకులతో సఖ్యతగా ఉండడంతో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట వేయాలని నిర్ణయించుకున్న జనసేన పార్టీ అధిష్టానం,ఇటీవల జరిగిన కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషించిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ జనసేన పార్టీ "ఇరిగెల" కుటుంబం నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టమైన సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది,కష్టపడి పని చేసే నాయకులందరూ పార్టీకి విలువైన వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్లడం జనసేన పార్టీ ధ్యేయమని పేర్కొంటున్నారు ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా ఆర్లగడ్డ జనసేన పార్టీ నాయకులు "ఇరిగెల బ్రదర్స్" మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరి ని, ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ లో నంద్యాల జిల్లాలో ఇవ్వాల్సిన పదవులు ప్రాధాన్యత అవకాశాల పై చర్చించినట్లు తెలుస్తుంది విశ్వసనీయ వర్గాల తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లాలో "ఇరిగెల కుటుంబానికి" తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కష్టపడి పని చేసే నాయకులు ఎప్పుడూ మరుగునపడకూడదనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో వ్యక్తమవుతున్నాయి మొత్తం గా చూస్తే నంద్యాల జిల్లా లో జనసేన పార్టీ కి "ఇరిగెల కుటుంబానికి"కి ప్రాధాన్యం మరింత దృఢపడే అవకాశం కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.

# ఆ నలుగురు కార్యక్రమంలో ఆగేది లేదంటున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

## - బంధువుల లేని వ్యక్తి ని చివరి మజిలీకి చేర్చిన ఫౌండేషన్ సభ్యులు







యాడికి ఫిబ్రవరి 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని వెంగన్న పల్లి గ్రామంలో గుత్తి సూర్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడని విషయం తెలుసుకున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. వివరాల మేరకు వెంగన్న పల్లి గ్రామంలో నివసిస్తున్న గుత్తి సూర్యనారాయణ రెడ్డి ( వయసు 70 సంవత్సరాలు ) ఆదివారం సాయంత్రం ఛాతి నొప్పితో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లడం జరిగింది. ఆస్పత్రిలో ఉన్న డాక్టర్లు సూర్యనారాయణ రెడ్డిని పరీక్షించి హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగిందని తెలియజేశారు. మృతుడికి కుమారుడు ఉన్న ఇదివరకే మరణించడంతో అంతక్రియలు చేయడానికి ఎవరూ లేకపోవడంతో వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ సంఘం అధ్యక్షుడు జి. నాగముణి రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం అందించి మృతుడి అంత్యక్రియలు పూర్తి చేయాలని కోరడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి వెంగన్న పల్లి గ్రామానికి వెళ్లి మృతుడి అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది.

అయినవాళ్లు లేని వారికి ఆప్త మిత్రుల వలె వచ్చి గుత్తి సూర్యనారాయణ రెడ్డి అంత్యక్రియలను పూర్తి చేసినందుకు ఆయన భార్య మరియు గ్రామస్తులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాయి వరపు నాగరాజు, కావలి సుధాకర్, బోయ అశోక్, కుమార్ పాల్గొనడం జరిగింది...

# చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించిన సి.ఐ. శ్రీనివాసులు






యాడికి ఫిబ్రవరి 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రమైన యాడికి నందు శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం నందు జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలను యాడికి యు.పి.ఎస్. సి.ఐ.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రస్థాయి సీనియర్, జూనియర్ కబడ్డీ పోటీలను ఆలయ కమిటీ సభ్యులు తె.దే.పా జనసేన, భా.జ.పా. నాయకులతో కలిసి ప్రారంభించినారు. అనంతరం సి.ఐ. శ్రీనివాసులు మాట్లాడుతూ శివలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు అందరూ ఆనందంతో ఎటువంటి అల్లర్లు, గొడవలు లేకుండా రథోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్రస్థాయి కబడ్డీ విజేతలకు మొదటి బహుమతి దాతలు వెలిగండ్ల ఆదినారాయణ టి.డి.పి.పట్టణ అధ్యక్షుడు, సుభహాన్ టి.డి.పి.మైనారిటీ అధ్యక్షుడు, దాసరి రామచంద్ర, బద్దెల రాముడు, బుక్కేలక్ష్మణ్ నాయక్, 50వేల రూపాయలు బహుమతిని అందించనున్నారు. రెండవ బహుమతి దాతలు, తీరం పురం నీలకంఠ మండల టి.డి.పి.బీ.సీ.సెల్ అధ్యక్షుడు,గుండా నారాయణస్వామి, గన్నె రమేష్, వెలిగండ్ల ఉపేంద్ర, నలభై వేల రూపాయలను అందించనున్నారు. మూడవ బహుమతి దాతలు,లక్ష్మీ ప్రసన్న జువెలర్స్ నీలూరు చంద్రశేఖర్ ముప్పై వేల రూపాయలు అందించనున్నారు. నాలుగవ బహుమతి దాతలు గంగవరం రవితేజ, ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ యాడికి బ్రాంచ్ గంగాధర్, భాస్కర్ రెడ్డి ఇరవై వేల రూపాయలను అందించనున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా,జనసేన, భా.జా.పా. జె.సి. అభిమానులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్




నేటి శుభోదయ నంద్యాల, నంద్యాల జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 24 న్యూస్ : నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 36 మంది లబ్ధిదారులకు 23 లక్షల 25 వేల 962 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 23 లక్షల రూపాయలకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , కౌన్సిలర్ నాగార్జున, బీసీ సాధికార సమితి కన్వీనర్ గోవింద్ నాయుడు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర సురేష్ కుమార్ , షేక్ మున్న మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

గుంటూరు, ఫిబ్రవరి 24 : మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి సేవా కుమార్, బహుజన సమాజ్‌వాపార్టీ ప్రతినిధి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వైవీ సుబ్బారావు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కే కే గుప్తా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎన్ ఓంకార్, జనసేన పార్టీ ప్రతినిధి సీహెచ్ త్రినాధ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్, క్లైయిమ్స్ పరిష్కారం నియోజకవర్గాల వారీగా వివరాలను తెలిపారు, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను వేగవంతం చేయాలన్నారు.

## ఏపీ స్టేట్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026లో ప్రతిభ చాటిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 24 (బేతురంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఏపీ స్టేట్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన రన్నింగ్ రేసులో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా సహచర ఎమ్మెల్యేలు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దృఢసంకల్పం, క్రమశిక్షణ ఉంటే ఏ వయస్సులోనైనా విజయం సాధించవచ్చని ఎమ్మెల్యే మరోసారి నిరూపించారు ప్రజాసేవలోనే కాక క్రీడారంగంలోనూ తన ప్రతిభను చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విజయంతో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు గర్వపడుతున్నారు. మిగతా పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## కల్తీ పాలు సంఘటనలో చనిపోయిన వారి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు...!

### - కలెక్టర్ కీర్తి చేకూరి, రుడా చైర్మన్ 'బొడ్డు'..,రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే 'ఆదిరెడ్డి' చేతుల మీద బాధితులకు చెక్ లు అందజేత..!!





రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె,) : కల్తీ పాలు సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రకటించిన విధముగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్ లను మంగళవారం సాయంత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రూడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులు బాధితుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియా సొమ్ము మృతుల కుటుంబాలు ఒక్కరికి 10 లక్షల రూపాయలు చొప్పున చెక్ ల రూపంలో అందచేయడం జరిగింది. చౌడేశ్వర నగర్ కు చెందిన శేషగిరి రావు (72 పురుషుడు), గాంధీపురం కు చెందిన తాడి రమణి (58)హా తాడి కృష్ణ వేణి (76) కుటుంబాలకు ఈ చెక్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు అధికారులు, పాల్గొన్నారు

## ఇ.వి.యం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్




గుంటూరు, ఫిబ్రవరి 24 : కలెక్టరేట్ ఆవరణలోని ఇ.వి.యం గోడౌన్ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్ కు వేసిన తాళాల సీళ్ళు , సీసీ కెమెరాల డిసిప్లే , ప్రాంగణంను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇ.వి.యం గోడౌన్ భద్రత విషయంలో రాజీ లేకుండా అవసరమైన అన్ని చర్యలు నిరంతరం పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణా రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఎస్ఈ హజరతయ్య,హౌహౌఆర్ అండ్ బీ ఎలక్ట్రికల్ డీఈ కాళిమాత, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, ఏపీఎస్పీ బెటాలియన్ ఎఆర్ఎస్ఐ బాల కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## 'బుచ్చంపేట బాబు జగ్జీవన్ రావ్ కాలనీలో ప్రభుత్వ కాలనీ వాసుల ఉమ్మడి భూమిని ఆక్రమించాలని చూడడం అన్యాయం'

### - స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేయాలి..







కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గశీ కోరుకొండ మండలం బుచ్చింపేట బాబు జగ్జీవన్ రావు కాలనీలో దశాబ్దాల తరబడి ఖాళీగా ఉంటున్న ప్రభుత్వ కాలనీ వాసుల ఉమ్మడి భూమిని స్థానిక నాయకుడు ఆక్రమించి ప్రయత్నం చేయడం అన్యాయమని ఇది స్థానిక మహిళలు కాలనీవాసులు ఉమ్మడి అవసరాలకు ఉపయోగించుకుంటూ ఉండడం జరుగుతుందని తమకు న్యాయం చేయాలని ఆ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం బాబు జగ్జీవన్ రావ్ కాలనీలోని మహిళలు బహిర్భూమిగా ఏళ్ల తరబడి వాడుకుంటున్న ఖాళీ స్థలాన్ని స్థానిక నాయకుడు, మాజీ సర్పంచ్ ఆక్రమించడానికి సిమెంట్ స్తంభాలతో ఫెన్సింగ్ వేయడానికి ప్రయత్నించడంతో ఆ ప్రయత్నాన్ని స్థానికులు, గ్రామస్తులు, మహిళలు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, యూత్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను, అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం

### - ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం



విజయవాడ : ఫిబ్రవరి 24 : నగర అభివృద్ధే లక్ష్యంగా... విజయవాడ నగరాన్ని భవిష్యత్‌లో ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకోసం స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ పనులతో పాటు నగర సుందరీకరణ కి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారైందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గ్రేటర్ విజయవాడ కాకముందే నగరంలోని సమస్యలను ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నగరాభివృద్ధిపై కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ చంటి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ రానున్న వర్షాకాలం దృష్ట్యా, నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు విజయవాడ నగర పాలక సంస్థ వారు తయారుచేసిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సమీక్షించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా ప్రస్తుత డిపిఆర్ ప్రకారం 8 మీటర్లకు వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో ఇంకా ను వర్షపు నీటి డ్రైన్ ల నిర్మాణం ఎక్కడైతే అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్టుగా, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో వర్షపునీటి నిలువల సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డిపిఆర్ తయారు చేశామని అన్నారు. అమరావతి ప్రాంతానికి అనుబంధంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం నుంచే స్ట్రామ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి డీపీఆర్ (ఞూ=) సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. గత పాలక మండలి డిపిఆర్ సిద్దం చేయటానికి కూడా సుముఖత వ్యక్తం చేయకపోవటంతో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్ పూర్తి చేయించినట్లు తెలిపారు. గతంలో ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టిన డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రాంమ్ వాటర్ పనుల్లో ఉన్న లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతూ ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నామని వివరించారు. నగరంలో నేషనల్ హైవేలో, పలు ప్రాంతాల్లో రాబోయే ఆర్.ఓ.బీలు (=ాదీలు), ఆర్.యూ.బీలు (=ఖదీలు) నిర్మాణానికి సంబంధించిన పనుల్లో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి , మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమన్వయం చేసుకునే దిశగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగరంలోని మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల్లో కలిసే ప్రాంతాల్లో మినీ ఎస్‌టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

రాబోయే గ్రేటర్ విజయవాడను దృష్టిలో ఉంచుకుని నగరంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారం నుంచి భారీ మౌలిక సదుపాయాల వరకు అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి లతో కలిసి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేలతో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.నగరానికి ప్రభుత్వం నుంచి తగిన గ్రాంట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. "విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం. నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. మౌలిక వసతులు, కాలువల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం" అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు ,క్లస్టర్ ఇన్చార్జ్ దీటి ప్రభుదాస్, 49వ డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపంగి మధు, టీడీపీ నాయకులు సరుగుపల్లి రమేష్, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, సూపర్ ఇండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె శ్రీనివాస్ ఏ శ్రీనివాసరెడ్డి జి సామ్రాజ్యం సురేఖ లతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు



మోపిదేవి ఫిబ్రవరి 24 : మోపిదేవి గురుకుల పాఠశాలలో రాష్ట్ర ర్యాంకులు సాధించిన జగ్గయ్యపేట నియోజకవర్గ విద్యార్థులను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం( సిఆర్పిఎఫ్ ) రాష్ట్ర కో కన్వీనర్, పెంటి శ్రీనివాసరావు అభినందించారు. మంగళవారం, మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల గురుకుల విద్యాలయం (బాలుర) మోపిదేవి నందు 2025- 26 విద్యా సంవత్సరంలో ఏపీ మ్యాథమెటిక్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 52వ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో జూనియర్స్ విభాగంలో ధారావత్ లక్ష్మణ్ ఐదవ తరగతి( డిపి తండా జగ్గయ్యపేట) నాలుగో ర్యాంకు మరియు ఏ పూర్ణ గణేష్ ఐదవ తరగతి( జయంతి పురం జగ్గయ్యపేట) ఐదవ ర్యాంకు సాధించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .